# సైన్స్ అండ్ టెక్నాలజీ

## పర్యావరణ సంబంధ అంశాలు

**1.** ప్రపంచంలోనే అతి పురాతనమైన, పెద్దదైన అంతర్జాతీయ పర్యావరణ సంస్థ ఏది?

ఎ) గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ (GEF)

బి) వరల్డ్ నేచర్ ఆర్గనైజేషన్ (WNO)

సి) గ్లోబల్ గ్రీన్‌గ్రోత్ ఇన్‌స్టిట్యూట్ (GGGI)

డి) ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (IUCN)

**2.** IUCN ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) స్విట్జర్లాండ్ బి) ఇటలీ సి) కెనడా డి) డెన్మార్క్

**3.** ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని (World Environment Day) నిర్వహిస్తున్నారు. దీనికి 2017 సంవత్సరంలో అధికారికంగా ఆతిథ్యమిచ్చిన దేశం ఏది?

ఎ) క్వీన్స్‌లాండ్ బి) కెనడా

సి) అమెరికా డి) ఇటలీ

**4.** 2017 సంవత్సరానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ఏమిటి?

ఎ) హరిత ఆర్థిక వ్యవస్థ – ప్రజల పాత్ర (Green Economy – Role of people)

బి) అటవీ సంపద – ప్రకృతి మీ సేవకై (Forest – Nature at Your Service)

సి) భూమిపై ప్రజలందరినీ ప్రకృతితో అనుసంధానం చేయడం (Connecting People to Nature)

డి) అనేక జీవజాతులు – ఒకే గ్రహం (Many Species – One Planet)

**5.** కింది అంశాలను జతపరచండి.

| జాబితా – ఎ | జాబితా – బి |
|---|---|
| i) యానిమల్ డిస్కవరీస్ | a) BSI |
| ii) ప్లాంట్ డిస్కవరీస్ | b) IUCN |
| iii) రెడ్ డేటాలిస్ట్ | c) ZSI |
| | d) UNEP |

ఎ) i-b, ii-c, iii-d బి) i-c, ii-a, iii-b

సి) i-d, ii-b, iii-c డి) i-c, ii-a, iii-b

**6.** 2016 సంవత్సరానికి మన దేశంలో జీవవైవిధ్యానికి మొత్తం ఎన్ని జాతులను కొత్తగా చేర్చారు?

ఎ) 499 బి) 399 సి) 299 డి) 699

**7.** నాసా గణాంకాల ఆధారంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదై, రెండో స్థానంలో నిలిచిన మాసంగా రికార్డు కైవసం చేసుకున్న నెల ఏది?

ఎ) 2016 మే బి) 2017 మే

సి) 2015 ఏప్రిల్ డి) 2017 ఏప్రిల్



R-29-7-17

**8.** పర్యావరణంపై మానవ ప్రభావంలో ప్రతి వ్యక్తి పాత్రను ఆధారంగా తీసుకుని గణించిన పర్యావరణ ప్రభావ గణన (Environmental Impact Survey) ప్రకారం మన దేశం ఎన్నో స్థానంలో ఉంది?

ఎ) 100వ బి) 50వ సి) 75వ డి) 25వ

**9.** ఇటీవల ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ సర్వే ఆధారంగా ప్రథమ స్థానంలో నిలిచిన దేశం ఏది?

ఎ) మొజాంబిక్ బి) ఇథియోపియా సి) కెన్యా డి) తజకిస్థాన్

**10.** ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ సర్వేను నిర్వహించే సంస్థ ఏది?

ఎ) ఎన్విరాన్‌మెంటల్ ఎవేర్‌నెస్ ఆర్గనైజేషన్

బి) గ్లోబల్ ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్టింగ్ ఆర్గనైజేషన్

సి) గ్లోబల్ సూపర్ సేవర్ మార్కెట్

డి) మనీసూపర్ మార్కెట్

**11.** కిందివాటిలో ప్రవాళ భిత్తికలను సంరక్షించడానికి ఒకేఒక మార్గంగా యునెస్కో దేన్ని ప్రతిపాదించింది?

ఎ) నేపాల్ ఒప్పందం బి) పారిస్ ఒప్పందం

సి) అమెరికా ఒప్పందం డి) మాంట్రియల్ ఒప్పందం

**12.** కిందివాటిలో ప్రవాళ భిత్తికలు విరంజనం (Bleaching of Coral reefs) కావడానికి ప్రధాన కారణం ఏది?

ఎ) సముద్రం చాలా విశాలంగా మారడం

బి) సముద్రంలో జలచరాలు, శైవలాల జనాభా పెరిగి, వాటి వ్యర్థపదార్థాలు ఎక్కువ కావడం

సి) సముద్రపు ఉష్ణోగ్రతలు పెరగడం

డి) సముద్రపు ఉష్ణోగ్రతలు బాగా తగ్గి, అవి ఘనీభవనం చెందడం

**13.** కిందివాటిలో వేటికి సముద్రపు వర్షారణ్యాలు (Rain Forests of the Oceans) అనే పేరుంది?

ఎ) ప్రవాళ భిత్తికలు బి) సముద్రపు శైవల అరణ్యాలు

సి) సముద్ర ముత్యపు దిబ్బలు డి) సముద్ర తిమింగలాలు

**14.** ప్రవాళ భిత్తికలు అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణాలు ఏవి?

i) 30° ఉత్తర, 25° దక్షిణ అక్షాంశాల మధ్య ఉండే ఉష్ణమండల మహా సముద్రాలు ఈ ప్రవాళ భిత్తికలకు అనుకూలం.

ii) పారదర్శకంగా ఉండే సముద్ర భాగాల్లో ఇవి బాగా అభివృద్ధి చెందుతాయి.

iii) సుమారు 20° ఉష్ణోగ్రత ప్రవాళాల పెరుగుదలకు అనుకూలం.

iv) సాపేక్షంగా తక్కువ లవణీయత ఉన్న సముద్ర ప్రదేశాలు ప్రవాళ భిత్తికల అభివృద్ధికి సహకరిస్తాయి.

ఎ) i, iv మాత్రమే బి) ii, iii మాత్రమే

సి) i, ii, iii మాత్రమే డి) i, ii, iii, iv

**15.** ఏ రాష్ట్ర ప్రభుత్వం ఒక కొత్త ప్రత్యేక రైనో రక్షణ దళాన్ని (SRPF – Special Rhino Protection Force) ప్రారంభించాలని యోచిస్తోంది?

ఎ) మేఘాలయ బి) అసోం సి) ఉత్తర్ ప్రదేశ్ డి) మహారాష్ట్ర

**16.** ఆసియన్ రైనోలలో అతిపెద్ద ఒంటికొమ్ము రైనోసిరస్‌లలో సుమారు మూడింట రెండువంతుల జనాభాకు ఆతిథ్యం ఇస్తున్న జాతీయ పార్క్ ఏది?

ఎ) జల్దాపారా బి) జిమ్‌కార్బెట్ సి) దూద్వా డి) కజిరంగా

**17.** ఇండియన్ రైనో విజన్ 2020 ముఖ్య ఉద్దేశం ఏమిటి?

ఎ) 2020 నాటికి భారత రైనోలను ప్రపంచవ్యాప్త విస్తరణ ప్రదర్శించేలా చేయడం

బి) 2020 నాటికి భారత రైనోలను సంకరీకరణం చెందించి, జన్యుపరంగా అభివృద్ధి చేయడం

సి) 2020 నాటికి వన్య రైనోల జనాభాను సుమారు 3,000 వరకు పెంచడం

డి) రైనోలకు తగిన ఆహారం సరఫరా చేయడం

**18.** కిందివాటిలో ఇండియన్ రైనో విజన్ 2020 (IRV 2020)లో భాగస్వామ్యం ఉన్న సంస్థలు ఏవి?

i) అసోం అటవీ విభాగం

ii) వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (WWF)

iii) బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్

iv) ఇంటర్నేషనల్ రైనో ఫౌండేషన్ (IRF)

v) US ఫిష్, వైల్డ్ లైఫ్ సర్వీస్

ఎ) i, ii, v మాత్రమే    బి) ii, iv, v మాత్రమే

సి) ii, iii, iv మాత్రమే    డి) i, ii, iii, iv, v

**19.** మన దేశంలో తెల్లపులులు ఎక్కువగా కనిపించే రాష్ట్రం ఏది?

ఎ) మధ్యప్రదేశ్    బి) మహారాష్ట్ర    సి) ఉత్తర్ ప్రదేశ్    డి) బిహార్

**20.** ఇటీవల దేనిపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ దేశవ్యాప్త నిషేధం విధించింది?

ఎ) కెన్నెల్స్

బి) ప్లాస్టిక్ గ్లాస్

సి) మాంజాగా పిలిచే గాలిపటం తాడు (Manja)

డి) వస్త్రంతో తయారు చేసిన గాలిపటాలు

**21.** నైలాన్ సంశ్లేషిత మాంజా (గాలిపటాలను ఎగరవేయడానికి ఉపయోగించే ప్రత్యేకమైన తాడు)ను నిషేధించమని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో వ్యాజ్యం దాఖలు చేసిన హక్కుల సంఘం ఏది?

ఎ) మానవ హక్కుల సంఘం (HRC)

బి) జంతు సంక్షేమ సంఘం (AWA)

సి) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్ (PETA)

డి) నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ వెల్ఫేర్ అసోసియేషన్ (NEWA)

**22.** కింది ఏ పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం భారతదేశంలో సగటు అటవీ విస్తీర్ణం శాతం 33.3% ఉండాలి?

ఎ) పర్యావరణ పరిరక్షణ చట్టం

బి) జాతీయ అటవీ విధానం

సి) సామాజిక అడవుల చట్టం

డి) వాయు కాలుష్య నివారణ చట్టం

**23.** 'ఆపరేషన్ సీ టర్టిల్'ను ఏ రాష్ట్రంలో చేపట్టారు?

ఎ) ఆంధ్రప్రదేశ్    బి) పశ్చిమ్ బంగ    సి) తమిళనాడు    డి) ఒడిశా

**24.** కింది పర్యావరణ పరిరక్షణ చట్టాలను అవి అమలైన సంవత్సరాలతో జత చేయండి.

| జాబితా – ఎ | జాబితా – బి |
|---|---|
| i) జల కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం | a) 1972 |
| ii) వన్యప్రాణి సంరక్షణ చట్టం | b) 1974 |
| iii) వాయు కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం | c) 1977 |
| | d) 1981 |

ఎ) i-b, ii-a, iii-d బి) i-a, 2-c, 3-d సి) i-b, ii-a, iii-c డి) i-d, ii-c, iii-a

**25.** పర్యావరణ పరిరక్షణ కోసం కర్బన సంబంధ పదార్థాల (ముఖ్యంగా బొగ్గు, చమురు లాంటి ఇంధనాలు) దహనంపై విధించే సుంకం ఏది?

ఎ) బొగ్గుపులుసు వాయు ఉద్గార సుంకం ($CO_2$ Tax)

బి) కార్బన్ టాక్స్

సి) ఫ్యూయల్ టాక్స్

డి) వాయు కాలుష్య ప్రక్షాళనా సుంకం (Air polution eradication Tax)

**26.** 1992 ఫిబ్రవరిలో ప్రారంభమైన ప్రాజెక్ట్ ఎలిఫెంట్ కింద ఏనుగుల సహజ ఆవరణ వ్యవస్థల్లో వాటి జనాభాను వృద్ధి చేయడానికి గుర్తించిన రాష్ట్రాలు మొత్తం ఎన్ని?

ఎ) 10 బి) 12 సి) 13 డి) 14

**27.** సైలెంట్ వ్యాలీ ఉద్యమం ఏ రాష్ట్రానికి సంబంధించింది?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) గుజరాత్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

**28.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| i) వేదాంతంగల్ బర్డ్ శాంక్చ్యుయరీ | a) రాజస్థాన్ |
| ii) సరిస్కా జాతీయ పార్క్ | b) కేరళ |
| iii) కేంప్‌బెల్ బే నేషనల్ పార్క్ | c) నికోబార్ దీవులు |
| iv) బందీపూర్ నేషనల్ పార్క్ | d) కర్ణాటక |

ఎ) i-b, ii-a, iii-c, iv-d బి) i-a, ii-b, iii-d, iv-c

సి) i-b, ii-a, iii-d, iv-c డి) i-d, ii-c, iii-b, iv-a

**29.** పవిత్ర అడవులు, పవిత్ర సరస్సులను (Sacred forests and lakes) ఏ రకమైన జీవవైవిధ్య సంరక్షణ విధానంగా పేర్కొంటున్నారు?

ఎ) పరస్థానీయ సంరక్షణ బి) స్వస్థానీయ సంరక్షణ

సి) మతపరమైన లౌకిక సంరక్షణ డి) జీవ పవిత్రతల ఆధారిత సంరక్షణ

**30.** జీనో బయానిస్ (Xeno Bionis) రసాయనాలు ప్రధానంగా ఏ కాలుష్యానికి కారణమవుతున్నాయి?

ఎ) జల కాలుష్యం (Water Pollution)

బి) వాయు కాలుష్యం (Air Pollution)

సి) భూమి కాలుష్యం (Soil Pollution)

డి) శబ్ద కాలుష్యం (Sound Pollution)

**31.** వాతావరణ కాలుష్యం వల్ల, గాలిలోని ఆస్బెస్టాస్ రేణువులను పీల్చడం వల్ల మానవుల్లో కలిగే ఊపిరితిత్తుల సంబంధ వ్యాధి ఏది?

ఎ) మీసోథీలియోమా బి) న్యూమోనియా సి) బ్రాంకియల్ ఎడిమా డి) పల్మనరీ ల్యుకేమియా

**32.** పర్యావరణంలో సల్ఫర్ డై ఆక్సైడ్ అధిక మోతాదుకు సూచికగా ఉపకరించే జీవాలు ఏవి?

ఎ) బ్రయోఫైట్లు బి) లైకెన్లు సి) డైనోసర్లు డి) శిలీంధ్రాలు

**33.** ఒక జలావరణ వ్యవస్థలో బయలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ (Biological Oxygen Demand) విలువ ఎక్కువగా ఉండటం కిందివాటిలో దేన్ని సూచిస్తుంది?

ఎ) అల్ప కాలుష్యాన్ని బి) అధిక కాలుష్య నిరోధకాలు

సి) అధిక కాలుష్యాన్ని డి) ఆవరణ వ్యవస్థలోని భూభాగ శాతాన్ని

**34.** సిమెంట్ కర్మాగారాల్లో పనిచేసే కార్మికులకు కిందివాటిలో ఏ కాలుష్య సంబంధమైన వ్యాధి వచ్చే ముప్పు ఎక్కువ?

ఎ) క్రానిక్ కిడ్నీ డిసీజ్ బి) రక్త క్యాన్సర్

సి) సెరిబ్రోప్లాసియా డి) సైటోసిలికోసిస్

**35.** కింది ఆవరణ వ్యవస్థల్లో అధికంగా జీవ వైవిధ్యాన్ని ప్రదర్శించే ఆవరణ వ్యవస్థ ఏది?

ఎ) మాంగ్రూవ్‌లు బి) టైగా భూములు

సి) ప్రవాళ భిత్తికలు డి) సమశీతోష్ణ వర్షారణ్యాలు

**36.** ప్రపంచ జీవ వైవిధ్య సంపదలో సుమారు 50 శాతం వరకు జీవ వైవిధ్య సంపద కిందివాటిలో ఏ ఆవరణానికి పరిమితమైనట్లు శాస్త్రవేత్తల గణాంకాలు సూచిస్తున్నాయి?

ఎ) ఉష్ణమండల వర్షారణ్యాలు (Tropical Rain Forests)

బి) సమశీతోష్ణ మండల వర్షారణ్యాలు (Temperate Rain Forests)

సి) టండ్రాలు (Tundras)

డి) ప్రవాళ భిత్తికలు (Coral Reefs)

**37.** భూగోళంపై జీవ వైవిధ్య సంపద భూమధ్య రేఖ నుంచి ధృవాల వైపు వెళ్తున్న కొద్దీ ఏ విధంగా ఉంటుందని శాస్త్రవేత్తల ప్రతిపాదన?

ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది

సి) సమంగా ఉంటుంది డి) అక్షాంశాల ప్రభావం లేదు

**38.** సూపర్‌సోనిక్ జెట్ విమానాలు కింది దేనిపై ప్రభావాన్ని చూపుతాయి?

ఎ) ఓజోన్ పొర బి) వాతావరణంలో ఆక్సిజన్

సి) వాతావరణంలో నీటి ఆవిరి డి) సౌరశక్తి

**39.** కార్బన్ మోనాక్సైడ్ రక్తంలో కిందివాటిలో దేనిపై ప్రభావం చూపుతుంది?

ఎ) ప్లాస్మా బి) సీరమ్ సి) హీమోగ్లోబిన్ డి) రక్త ఫలకికలు

**జవాబులు**

1-డి; 2-ఎ; 3-బి; 4-సి; 5-బి; 6-ఎ; 7-బి; 8-సి; 9-ఎ; 10-డి; 11-బి; 12-సి; 13-ఎ; 14-డి; 15-బి; 16-డి; 17-సి; 18-డి; 19-ఎ; 20-సి; 21-సి; 22-బి; 23-డి; 24-ఎ; 25-బి; 26-సి; 27-డి; 28-ఎ; 29-బి; 30-సి; 31-ఎ; 32-బి; 33-సి; 34-డి; 35-సి; 36-ఎ; 37-బి; 38-ఎ; 39-సి.

**రచయిత: కొర్లాం సాయి వెంకటేష్**